


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 8 డిసెంబర్ 2025

పేజీలు 8




# రైల్వేకోడూరులో "ఫ్యాన్" తిప్పేది ఎవరు?



**-వైసీపీ ఇన్చార్జి కోసం తీవ్ర ప్రయత్నాలు**

**ఇన్చార్జి రేస్‌లో వినయ విధేయ "రెడ్డి"**

**-ఆ రెడ్డికి అధిష్టానం అభయహస్తం**

**-ఆర్థిక, అంగ బలం విధేయత ప్రామానికంగా ఎంపికకు రంగం సిద్ధం**

వైసిపి పార్టీకి కంచు కోటగా ఉన్న నియోజకవర్గాలలో టక్కున గుర్తొచ్చే నియోజకవర్గం పులివెందుల తర్వాత రైల్వే కోడూరు. ఎందుకంటే వైయస్ ఫ్యామిలీకి ఎంతో నమ్మకంగా విధేయంగా పనిచేసే అనేక మంది నాయకులు కార్యకర్తలు పులివెందుల తర్వాత రైల్వే కోడూరులోని ఎక్కువగా ఉన్నారు. మూడు తరాల వైయస్ ఫ్యామిలీతో ఇక్కడి నాయకులకు ప్రజలకు ప్రత్యేక అనుబంధం ఉంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ విజయం సాధించగా అటు తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో వైసీపీ తిరుగులేని శక్తిగా రైల్వే కోడూరు లో ఎదిగింది. అయితే 2024 ఎన్నికల్లో తొలిసారి వైఎస్ఆర్సిపి రైల్వే కోడూరులో ఓటమి చెందడంతో రానున్న 2029 ఎన్నికలకు వైసీపీ శ్రేణులను సిద్ధం చేసి తిరిగి రైల్వే కోడూరులో ఫ్యాన్ ను తిప్పే ఇన్చార్జి కోసం అధిష్టానం గట్టిగానే కసరత్తు చేస్తుంది. అయితే ఎస్సీ సామాజిక వర్గం నియోజకవర్గం అయినా ఇన్చార్జ్ మాత్రం దాదాపు రెడ్డి సామాజిక వర్గం వారే ఉండడం గమనార్హం.అయితే ప్రస్తుతం టిడిపి ఇన్చార్జిగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రూపానంద రెడ్డి ఉండడంతో వైసీపీలో కూడా అందరిని కలుపుకుని పోయే రెడ్డి సామాజికవర్గ నేతను ఇన్చార్జిగా తీసుకువచ్చేందుకు ఇప్పటికే కసరత్తు కొనసాగుతుంది. మరి రైల్వే కోడూరులో 2029లో ఫ్యాన్‌ను జోరుగా తిప్పే నాయకుడు ఎవరో అతి త్వరలోనే తేలనుంది.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎస్సీ నియోజకవర్గం అయితేనేం అగ్రవర్గాల ఆధిపత్యం బలంగా ఉన్న నియోజకవర్గం. ఒకప్పుడు తెలుగుదేశానికి కంచు కోట, తరువాత కాంగ్రెస్‌కు, వైయస్సార్ కాంగ్రెస్‌కు పెట్టనికోట. 2024లో అనూహ్యాగా జనసేనకు అడ్డాగా మారింది. అయితే ఎన్ని సమీకరణాలు జరిగినా నేటికీ రైల్వే కోడూరు నియోజకవర్గంలో అన్ని మండలాలలోనూ వైఎస్సార్ కాంగ్రెస్‌కు బలమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు అన్నది నిజం.అయితే 2024 తర్వాత గత నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొరముట్ల శ్రీనివాసులే నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. అయితే కొరముట్ల శ్రీనివాసులు నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యేగా ఉన్న, ప్రస్తుతం 2029 ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉన్న ఆనవాయితీ ప్రకారం ఇన్చార్జిగా మాత్రం వేరొకరు ఉండడం పరిపాటి. ప్రస్తుతం టిడిపిలో ఇన్చార్జిగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రూపానందరెడ్డి దూసుకు పోతుండడం తో వైసీపీలో కూడా బలమైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతను ఇన్చార్జిగా ప్రకటించి పార్టీని మరింత వేగంగా ప్రజల్లోకి చొచ్చుకొనీ వెళ్లేలా అధిష్టానం ప్రణాళికల సిద్ధం చేసింది.

**ఆ రెడ్డి వైపే అధిష్టానం చూపు**

ఆ రెడ్డి వైపే అధిష్టానం రూపు ఉందని, ఇప్పటికే ఆ రెడ్డికి అధినేత నుండి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చిందని పలువురు చర్చించుకుంటున్నారు.

# కీడా,,, మేలా

**-జిల్లా విభజన కూటమికి కలిసొస్తుందా**

**-రాయచోటిలో సంబరాలు**

**-రాజంపేట, రైల్వే కోడూరులో అసంతృప్తి జ్వాలలు**

**-భవిష్యత్తు అంచనాలు నిజమయ్యేనా!**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు గత వైసిపి ప్రభుత్వంల జరిగిన జిల్లా విభజన ప్రభావం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సరిదిద్దే క్రమంలో గతంలో జరిగిన తప్పును సరిదిద్దుతామని తిరిగి తమను మోసం చేస్తున్నారని భావన ప్రజల్లో కలుగుతుందని స్పష్టంగా అర్థం అవుతుంది. ముఖ్యంగా మదనపల్లి జిల్లా ప్రకటించిన తర్వాత అన్నమయ్య జిల్లాలో కేవలం మూడు నియోజవర్గాలను ఉంచడం, అందులో రాజంపేట జిల్లా కేంద్రం అంశం తేల్చకపోవడం, రాయచోటి జిల్లా కేంద్రం అంటూ అక్కడ సంబరాలు చేయడం, రాజంపేట రైల్వే కోడూరు ప్రజలు తమకు అన్యాయం జరిగిందని రోడ్లు ఎక్కుతుండడం, సుండుపల్లి వీరపల్లి మండలాల ప్రజలు తమను రాయచోటి రెవిన్యూ డివిజన్ లో కలపమని కోరుతుండడం, సిద్ధవటం ఒంటిమిట్ట ప్రజలు కడప రెవెన్యూ డివిజన్ కడప జిల్లాలో కలపమని కోరుతూ ఉండడంతో ఇందులో ఏది జరక్కపోయినా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. మూడు నియోజకవర్గాలతో ఉన్న అన్నమయ్య జిల్లాలో రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల సహకారం లేకుండా రాయచోటి జిల్లా కేంద్రంగా ఎలా మనుగడ సాగుతుందో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఎవరి ప్రాంతాన్ని వారు అభివృద్ధి చేసుకునేందుకు వేగంగా పావులు కదుపుతుండడం, ప్రజలు కూడా తమ అభిప్రాయాలను తెలియ జేస్తూ ప్రభుత్వాలకు వినతులతో కూడిన హెచ్చరికలు జారీ చేస్తుండడంతో భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికి ఈ జిల్లా విభజన అంశాలు అనుకూలంగా ఉంటాయో ప్రతికూలంగా ఉంటాయో అర్థం కాని పరిస్థితిలో ప్రస్తుతం జిల్లా విభజన అంశం కొనసాగుతుంది. దీనికి తోడు జిల్లా విభజన అంశంలో గత వైసిపి ప్రభుత్వం చేసిన కొన్ని అనాలోచిత నిర్ణయాల వలన ఇప్పటికి ప్రజల్లో వ్యతిరేకత ఉంది. మరి కూటమి ప్రభుత్వం సరిదిద్దుతామని చెప్పి ప్రస్తుతం సరిదిద్దీ క్రమంలో తప్పటడగు చేస్తే మాత్రం ఇబ్బందులు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి విభజన అంశం కూటమికి కలిసొస్తుందా లేదా వేచి చూడాలి.

# మహిమ క్షేత్రం మల్లయ్య కొండ

**-చరిత్ర కలిగిన ఆలయం... మల్లయ్య కొండ..**

**-మల్లికార్జున దర్శనం ఎంతో పుణ్యం**

**-ఆహ్లాదకర వాతావరణం**

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం మల్లయ్య కొండలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయం ఒక పురాతన, ప్రసిద్ధ శివాలయం. దీని చరిత్రకు సంబంధించి నిర్దిష్ట పురాణాలు తక్కువగా ఉన్నప్పటికీ,ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుపొందింది. ఇక్కడ మహా శివరాత్రి సమయంలో లక్షలాది మంది భక్తులువచ్చి స్వామిని దర్శించుకునీ స్వామిని పూజిస్తారు. మల్లయ్య కొండపై గుహలు, పచ్చదనం, చల్లని వాతావరణం ప్రత్యేకతలను కలిగి ఉన్నాయి. ఆలయంలో ప్రధాన దేవతలు శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనం మహా భాగ్యంగా భక్తులు భావిస్తారు. ముఖ్యంగా శివరాత్రి పర్వదినాన లక్షలాది మంది భక్తులు ఈ క్షేత్రాన్ని సందర్శించి, ఆధ్యాత్మిక అనుభూతి నీ పొందుతారు. భక్తులు మల్లయ్య స్వామిని దర్శించడం తమ అదృష్టంగా భావిస్తారు, కొండపై ఉన్నప్పుడు మనసు ప్రశాంతంగా ఉంటుందని చెబుతారు.





ఈ ఆలయం చాలా కాలంగా ఉన్న పురాతన శివక్షేత్రం,పురాణ ప్రాశస్త్యం, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ దేవస్థానానికి ఒక కార్యనిర్వహణ అధికారి ఉంటారు, వారు ఆలయనిర్వహణ బాధ్యతలు చూసుకుంటారు. మల్లయ్య కొండ ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా, ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదకరమైన ప్రదేశంగా నిలుస్తుంది. ఎన్నో క్షేత్రాలలో ఉన్న దైవ శక్తితో పాటు ప్రకృతి ప్రసాదం

మిగతా 2లో

సూర్య
www.suryaa.com





## మహిమ క్షేత్రం మల్లయ్య కొండ

**(మొదటి పేజీ తరువాయి)** ఇక్కడ భక్తులకు మరింత మనశ్శాంతిని కలిగిస్తుంది. కావున శివ భక్తులకు మల్లయ్య కొండ మరో గొప్ప క్షేత్రంగా మిగలడంతో పాటు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ఇక్కడికి వచ్చే భక్తులకు మంచి జరుగుతుందని నమ్మకం అనాదిగా కొనసాగుతుంది.

## పురుగుల మందు సేవించి వృద్ధురాలు ఆత్మహత్య

**సిద్దవటం,మేజర్ న్యూస్:** మండలంలోని బొగ్గిడివారిపల్లి గ్రామ పంచాయతీ పాలకొండ్రాయిని పల్లి గ్రామానికి చెందిన పెద్ద వెంకటలక్ష్మమ్మ (63) అనే వ ృద్ధురాలు పంట పొలాలకు వేసే పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు మ ృతురాలి అన్న కుమారుడు కుప్పాల వెంకటసుబ్బయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మానాన్న సొంత చెల్లెలైన పెద్ద వెంకటలక్ష్మమ్మ (63) తన చిన్నతనం నుండి తన ఇంట్లోనే నివాసం ఉంటుందన్నారు. ఆమె భర్త రమణయ్య చనిపోవడంతో తమ ఇంటి దగ్గరే ఉంటూ మమ్మల్ని పెంచి పోషించిందన్నారు. ఆమెకు పిల్లలు కలగలేదన్నారు. ప్రస్తుతము తాను, తన అమ్మ లక్ష్మీదేవి మరియు భార్య లక్ష్మీ దేవి మరియు తన ముగ్గురు పిల్లలు మరియు మామేనత్తతో కలిసి నివాసం ఉంటున్నామన్నారు. తాను వ్యవసాయం పనులు చేసుకుంటూ జీవనము కొనసాగిస్తున్నానన్నారు. తన తండ్రి చిన్నతనంలోనే అనారోగ్యంతో చనిపోయినాడన్నారు. మా తన మేనత్త పెద్ద వెంకటలక్ష్మమ్మ గత కొంతకాలంగా పక్షపాతము వచ్చి ఆనారోగ్యంతో బాధపడుతూ ఉండగా తాము నాటు వైద్యము మరియు ప్రైవేటు ఆసుపత్రిలో చూపిస్తూ ఉండినామన్నారు. అంతట తాను ఆమె ఆరోగ్యం బాగు కోసం ఇతరుల వద్ద నుండి డబ్బులు అప్పు చేసి చూపిస్తూ ఉండినానన్నారు. అయినప్పటికీ ఆమెకు ఆరోగ్యం సహకరించలేదని నేను మీకు భారం కాకూడదని చనిపోతే బాగుంటుందని అప్పుడప్పుడు మాతో చెప్పి బాధపడేదన్నారు. అయినప్పటికీ నేను ఆమెకు ధైర్యం చెబుతూ హాస్పిటల్లలో చూపించుకుంటూ ఉండినామన్నారు. శనివారం 6వ తేదీన ఉదయం 8 గంటలకు తన అమ్మ, తన భార్య పొలం పనులకు పొలం వద్దకు పోగా తన పిల్లలు స్కూలుకు వెళ్లగా తాను పంట పొలాలకు మందు కోసము భాకరాపేటకు పోయినానన్నారు. తన మేనత్త ఒక్కటే ఇంటి వద్ద ఉందన్నారు. తరువాత తాను మందులు తీసుకొని తిరిగి సుమారు ఉదయం సుమారు 9:30 గంటలకు ఇంటికి రాగ తన మేనత్త వెంకటలక్ష్మమ్మ ఇంటి వద్ద వాంతులు చేసుకుంటూ ఉందన్నారు. అది గమనించిన తాను ఏమి అయిందని అడుగగా ఇంట్లో పంట పొలాలకు వాడే ఏదో పురుగుల మందు తాగినానని చెప్పిందన్నారు. వెంటనే తాను ఈ విషయాన్ని తమ అమ్మకు, తన భార్యకు, మరియు బందువులకు చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా 108 అంబులెన్స్ కి ఫోన్ చేయడం జరిగిందన్నారు. కొద్దిసేపటికి 108 అంబులెన్స్ రాగా ఇరుగు పొరుగు సహాయంతో తమ మేనత్తను తాను, తన అమ్మ లను చికిత్స కోసం అంబులెన్స్ లో ఎక్కించుకొని కడప రిమ్స్ ఆసుపత్రికి తీసుకొని వచ్చానన్నారు. అక్కడ డాక్టర్లు చికిత్స చేస్తూ ఉండగా రాత్రి సుమారు 7.16 నిమిషాలకు కోలుకోలేక చనిపోయిందన్నారు. శనివారం అనగా 7వ తేదిన సిద్దవటం పోలీస్ స్టేషన్ కు వచ్చి పై జరిగిన విషయం చెప్పి మామేనత్త వెంకటలక్ష్మమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన కోసం అప్పులు చేసి చూపిస్తున్నారని మధనపడుతూ తాను కుటుంబ పోషణకు భారం కాకూడదని ఉద్దేశ్యంతో జీవితంపై విరక్తిచెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో పంట పొలాలకు వాడే ఏదో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. తన మేనత్త మరణంపై మాకు ఎవరిపైన ఎలాంటి అనుమానం లేదని కావున మీరు విచారించి చేయమని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు.

## సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటాం

**- యంగ్ ఇండియా పౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటామని యంగ్ ఇండియా సేవా పౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు.ఈ సందరరేగా ఆదివారం ఆయన మాట్లాడుతూ కరా?టక రాష్ట్రం,బీదర్ పట్టణంలో ఓ చిన్నారి వైద్యానికి రక్తం అవసరం కాగా మా సంస్థను ఆశ్రయించగా సంస్థ సభ్యుడు శుభం బజాజ్ చిన్నారికి అవసరమైన రక్తాన్ని అందించాడన్నారు.ఇప్పటి వరకు బజాజ్ 23 సార్లు రక్తదానం చేయడం ప్రశంసనీయమన్నారు.సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామని,భవిష్యత్తులో మరింత విస్త ృతం చేస్తామన్నారు.సేవా కార్యక్రమాలలో తనకు సహకరిస్తున్న ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## రైల్వే కోడూరులో "ఫ్యాన్" తిప్పేది ఎవరు?

**(మొదటి పేజీ తరువాయి)**అయితే రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఇన్చార్జి రేసులో బలమైన రెడ్డి సామాజిక వర్గం నేతలు ఉండడం, ఎన్నారైకి చెందిన రెడ్డి సామాజిక వర్గం నేతలు కూడా భారీగా ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతుండడం, అనేక సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న వారు బలంగా ఒత్తిడి తీసుకొస్తుండడం, ప్రతి మండలంలోనూ రెడ్డి సామాజిక వర్గం నేతలు అధిష్టానానికి చాలా దగ్గరగా ఉండడం చూస్తుంటే రైల్వే కోడూరు వైసిపి ఇన్చార్జి పదవి ఎవరికి దక్కుతుందో తెలియదు. కానీ ఎవరికీ ఇచ్చిన ఇతరులు మాత్రం భగ్గుమని అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా అర్థం అవుతుంది. మరి చూడాలి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కొరముట్ల శ్రీనివాసులు కు అనేకమంది ఇన్చార్జిలతో పనిచేసిన అనుభవం ఉండటంతో మరి ఆయన ఎవరికి ఓటేస్తారో, అధినేత తన మరో పులివెందులకు ఎవరిని రథసారథి గా నియమిస్తారో వేచి చూడాలి.

## ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పెద్దమండ్యం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలహారం వేసి ఘనంగా నివాళుర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1948 సంవత్సరంలో మానవ హక్కుల కల్పించినప్పుడు ప్రజలందరూ జీవించే హక్కు వచ్చిందని చాలా సంతోషించారు.అయితే మానవ హక్కులను ఐక్యరాజ్యసమితి ఇవ్వక మునుపే 1920 సంవత్సరంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మానవ హక్కులను కల్పించడం జరిగింది దీని ద్వారా అందరితో సమానంగా జీవించే హక్కు,స్వేచ్ఛగా, సమానత్వంగా కులాలకు అతీతంగా నడిచే హక్కు,నీరు తాగే హక్కు కల్పించాడు.అంతేకాకుండా 2000 సంవత్సరాలుగా 10 శాతం ఉన్న అగ్రకులాల వాళ్లు 85% ఉన్న అణగారిన వర్గాల ప్రజలను అణచివేసి బానిసలుగా చూస్తున్న తరుణంలో అంబేద్కర్ పుట్టిన తర్వాత అనేక కష్టాల పడి అవమానాలు పడి స్కాలర్షిప్ తో చదువుకొని, ప్రపంచంలోని అత్యున్నత యూనివర్సిటీలైన క్రెమ్ బ్రిడ్జి యూనివర్సిటీ కొలంబియా యూనివర్సిటీ చదివి 85% ఉన్న అణగారిన వర్గాల ప్రజల జీవితాలను భారత రాజ్యాంగం ద్వారా మార్చిన ఆశాజ్యోతి అంబేద్కర్ అని,దేశంలోని అత్యంత దేశభక్తుడు అంబేద్కర్ ఏవిధంగా అంటే ఒక ఇంటర్వ్యూలో విలేఖరి మీకు మీరంటే ఇష్టమా లేక కుటుంబం అంటే ఇష్టమా అని అడుగగా నా కుటుంబమని,నీకు కుటుంబం ఇష్టమా లేక దేశం ఇష్టమా అని అడగగా దేశమంటే ఇష్టమని చెప్పాడు.ఇలాంటి గొప్ప దేశభక్తున్ని పాఠ్యాంశాలలో కేవలం దళితుడుగానే చూపెట్టారని ఆయన దేశ నాయకుడని వీరు కొనియాడారు.కావున భారత రాజ్యాంగాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

## యాలహంకలో రెడ్డి బంధు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

**- హాజరైన మదనపల్లి రెడ్డి సంఘం నాయకులు**





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రెడ్డి బంధు బెంగుళూరు వారి ఆహ్వానం మేరకు ఆదివారం బెంగళూరు నగరం యలహంకలో జరిగిన ఆత్మీయ సమావేశానికి మదనపల్లి రెడ్డి సంఘం నాయకులు హాజరయ్యారు.(టుగెథర్ ఉయ్ స్టాండ్) పేరిట కనెక్షన్,సెలెబ్రేషన్స్ మరియు యూనిటీ కొరకు ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల రెడ్డి సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశానికి మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,ఉపాధక్షులు వి.సాంబశివా రెడ్డి,కార్యవర్గ సభ్యులు తట్టి శ్రీనివాసులు రెడ్డి,వై.నాగేశ్వర్ రెడ్డి,ఎస్.మాధవ రెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు కో-ఆర్డినేటర్ ఎన్.సాంబశివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ల అభ్యున్నతి, ఐకమత్యం కోసం ఈ సమావేశం దోహదపడుతుందన్నారు.వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన రెడ్డి ప్రముఖులు తమ సలహాలు అందించాలన్నారు.మదనపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను ఈ సమావేశంలో వెల్లడించడం జరిగిందన్నారు.

## అక్రమాలు చేసిన వారికి జగన్ వత్తాసు పలకడం సిగ్గుచేటు

**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ మధుబాబు ఆగ్రహం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పరకామణి కేసు చిన్న చోరీ అని జగన్మోహన్ రెడ్డి చెప్పడం మహా పాపం,దారుణమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ మధుబాబు ఆరోపించారు.ఈ సందర్భంగా దేవుడి సన్నిధిలో అక్రమాలు చేసిన వారికి జగన్ వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామిపై జగన్మోహన్ రెడ్డికి భక్తి,విశ్వాసం,గౌరవం లేదు కాబట్టే తన పాలనలో ఆ దేవుడిపై విశ్వాసం లేని,వేరే మతంను విశ్వసిస్తూ, ఆచరించే వ్యక్తులను టిటిడి బోర్డు చైర్మన్లుగా నియమించి టిటిడిలో పలు అక్రమాలకు ఆస్కారం కల్పించారన్నారు. కల్తీ నెయ్యితో దేవుడు ప్రసాదాన్ని అపవిత్రం చేశారని,జగన్మోహన్ రెడ్డి తన వారిని వెనకేసుకు రావడం కోసం పరకామణి కేసు చిన్న చోరీ అంటూ కేసును ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.వైకాపా పాలనలో టిటిడిలో జరిగిన అన్ని రకాల అక్రమాలపైనా దర్యాప్తు చేయించి కారకులపై చర్యలు తీసుకోవాలని టిటిడి దర్మకర్తల మండలిని కోరుతున్నామన్నారు.దేవుడు సన్నిధిలో అక్రమాలు,పాపాలు చేసిన వారు ఎవ్వరైనా,ఎంతటి వారు అయినా ఆ దేవుడి శిక్ష నుండి తప్పించుకోలేరన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో హంతకులు, రేపిస్టులు, దోపిడీదారులు,కల్తీ మద్యం, భూకబ్జాదారులకు అడ్డు, గంజాయి బ్యాచ్,నేరస్తులుకు అడ్డు,అదుపు లేకపోవడంతో పేట్రేగిపో యారన్నారు. ప్రశాంతంగా యుండె నెల్లూరు జిల్లాలో దోపిడీలు, హత్యలు చేయిస్తూ సెట్టిల్మెంట్లు చేసే లేడీ డాన్లు ను తయారుచేశారని విమర్శించారు.రాష్ట్రాన్ని నేరస్తుల అడ్డాగా మార్చారన్నారు.

# ఘనంగా శ్రీ విరూపాక్షేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్ర యుక్త శివాభిషేకం



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీరూపక్షేశ్వర శివాలయంలో మార్గశిర మాసము ఆరుద్ర నక్షత్ర యుక్త శివాభిషేకాన్ని అర్చకులు హరి స్వామి ఆధ్వర్యంలో శివభక్తుడు చినేపల్లి బాబు రెడ్డి సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు హరి స్వామి తెలియజేస్తూ ఆరుద్ర నక్షత్ర యుక్త శివాభిషేకము అనేది మహా శివునికి ప్రత్యేకంగా అత్యంత పుణ్యమయంగా భావించే అభిషేకమని ఇది ఆరుద్ర (తిరువాదిరై) నక్షత్రం ఉదయించిన సమయంలో చేస్తారని ఆ సమయములు ఆరుద్ర నక్షత్రం శివుడి తాండవతో ప్రకాశించి ఆనంద తాండవంతో పవిత్రమైన శివతత్వాన్ని సూచిస్తుందని తెలిపారు. ఆరుద్ర నక్షత్ర ఉన్న రోజున శివలింగానికి పాలు, నీరు, తేనె, పంచామృతం వంటి ద్రవాలతో అభిషేకం చేస్తే పాప విమోచనం కలిగి,శాంతి సిద్ధిస్తుందని తెలిపారు. అనంతరం విరూపాక్షేశ్వర స్వామికి ప్రత్యేకంగా తయారుచేసిన తిరువత్తలై కలి అనే ప్రీతికరమైన నైవేద్యాన్ని సమర్పించారు.ఈ అభిషేక కార్యక్రమాన్ని శివ భక్తాదుల మధ్య ఘనంగా నిర్వహించారు.

# రోడ్లే నిలయంగా ఆవులు ఇక్కట్లకు గురౌతున్న ప్రయాణికులు విద్యార్థులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో పాత బస్టాండ్ నుంచి టోల్ గేట్‌వరకు రోడ్లపై అడ్డంగా తిరుగుతున్న ఆవుల చాలా సమస్య మరోసారి చర్చనీయాంశమైంది. పట్ట ణంలోని గో యజమానులకు సంబంధిత అధికారులు చొరవచూపి రోడ్డుపైకి రాకుండా నిరోధించాలని, పశువులను రోడ్లపై వదిలేస్తే వాటిని గోశాలకు తరలిస్తామని స్పష్టంగా ప్రకటించాలని, రోజులు గడుస్తున్నా ఆవులను నిరోధించడానికి లేని విధంగా ఆ అమలులో మాత్రం పురోగతి కనిపించకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, మార్కెట్ ప్రాంతాల్లో, రద్దీ రోడ్లపై ఆవులు అడ్డంగా తిరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నదని, రాత్రివేళ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. రోడ్లపై పశువుల సంచారం తగ్గించేందుకు అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.పశు యజమానులు కూడా తమ పశువులకు సరైన సంరక్షణ కల్పించాలని, పట్టణ శుభ్రత,భద్రతల కోసం అందరూ కలిసి బాధ్యత వహించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజల భద్రత కోసం ప్రారంభించిన చర్యలు నిజంగా రోడ్డుపై అమలు అయ్యే రోజే పట్టణంలో సమస్యకు పరిష్కారం అని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అయ్యప్ప స్వామి కొండకు తరలి వెళ్లిన అయ్యప్ప భక్తులు

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** మాల దరించిన అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప స్వామి కొండకు ఆదివారం రాత్రి తరలి వెళ్లారు ఈ సందరరేగా మండల కేంద్రమైన సిద్ధవటం లో అయ్యప్ప స్వాముల గురుస్వామి అతి కారి సుబ్బరాయుడు మాట్లాడుతూ కార్తీక మాసాలలో మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు మండల పూజ అనంతరం తమ మొక్కులు తీర్చుకోవడానికి కేరళ రాష్ట్రంలోని అయ్యప్ప స్వామి కొండకు తరలి వెళ్తున్నామని గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్పను వేడుకుని సిద్ధవటం మండలాన్ని తిరిగి కడప జిల్లాలో విలీనం కొరకై శబరిమలైలో కొలువుతీరిన అయ్యప్పను వేడుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



# పరమశివుడికి ఆరుద్ర నక్షత్ర ప్రత్యేక అభిషేకం

**-తెల్లవారుజామున మూడు గంటల నుండి మొదలు**

**-విభూది భష్మం శివలింగానికి అభిషేకించిన అర్చకులు**

**చిట్వేలి,మేజర్ న్యూస్:** పరమశివుని పట్ల భక్తి పార్వస్యం మధ్య ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం, తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాల నుండి ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మ, చిట్వేలి నడిబొడ్డులో వెలసిన భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో ఆరుద్ర నక్షత్రం పూజలు వైభవంగా జరిగాయి. స్వామివారికి విభూది భస్మంతో అభిషేకించారు. ఈ ఒక్క అభిషేకం సంవత్సరానికి ఒక్కరోజు ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఎక్కువ జామున నిర్వహించడం విశేషమైన అభిషేకంగా భావించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ అభిషేక



ఘట్టాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామ స్మరణతో శివాలయం మారుమ్రోగింది. మహా మంగళ హారతి ప్రత్యేక అలంకారంలో లింగరూప దర్శనం భక్తులకు కల్పించారు. అనంతరం భువనేశ్వరి అమ్మవారి వద్ద కుంకుమార్చన మహిళలు వారే స్వయంగా కుంకుమార్చన చేసే అవకాశం రావడంతో భక్తిపార్వస్యంలో మహిళలు అమ్మవారిని సేవించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.

# పీలేరులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చెయ్యాలి

**-అన్నమయ్య జిల్లా డివిఎంసి సభ్యుడు బోదీషా వలి**

**కేవి పల్లి మేజర్ న్యూస్:** పీలేరు పట్టణంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని అన్నమయ్య జిల్లా డివిఎంసి సభ్యుడు బోదీషా వలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. పీలేరు ఇప్పటికే రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చెందుతున్నందున, స్థానిక విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను మరింతగా విస్తరించేందుకు స్టడీ సర్కిల్ అవసరమని ఆయన తెలిపారు. బోదీషా వలి మాట్లాడుతూ, పీలేరు పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమైన నాణ్యమైన కోచింగ్ కోసం దూర ప్రాంతాలైన హైదరాబాద్, ఢిల్లీ, మద్రాసు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఇది పేద మరియు వెనుకబడిన వర్గాల కుటుంబాలకు భారం అవుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను పీలేరు కేంద్రంగా



ఏర్పాటు చేయడం అత్యవసరమని అన్నారు. స్టడీ సర్కిల్ మంజూరైతే ఉచిత కోచింగ్, లైబ్రరీ సౌకర్యాలు, అధ్యయన గదులు వంటి వసతులు అందుబాటులోకి వచ్చి స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని బోదీషా వలి అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పీలేరులో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను మంజూరు చేయాలని డివిఎంసి సభ్యుడు బోదీషా వలి అధికారులను విజ్ఞప్తి చేశారు.

# సాలాబాద్ కలిశెట్టి పెంచలయ్య మరణం చాలా బాధాకరం

**- ఒంటిమిట్ట తెలుగుదేశంపార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య**

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలంలోని సాలాబాద్ కలిశెట్టి పెంచలయ్య తిరుపతిలో అకస్మాత్తుగా మరణించడం ముద్దుబిడ్డ మండల తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తుమ్మలకుంట ఈశ్వరయ్య మాట్లాడుతూ కలిశెట్టి పెంచలయ్య తెలుగుదేశం పార్టీకి ఎంతో సేవలందించారని ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ తరఫున నాయకులకు కూడా ఆయన కుటుంబానికి తగినంత సాయి మంది ఇస్తారని తెలుగుదేశం పార్టీ ఉన్నత అధికారులు కూడా స్పందించి ఆయన కుటుంబానికి న్యాయం చేస్తామని ఆయన కుటుంబ అవసరాలు భవిష్యత్తును



దృష్టిలో ఉంచుకుని సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ ఉన్నత అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన స్పష్టం స్పష్టం చేశారు. అంతేకాకుండా కలిశెట్టి పెంచలయ్య తెలుగుదేశం పార్టీకి సేవలను పార్టీ నాయకులు కచ్చితంగా గుర్తిస్తారని ఆయన కుటుంబానికి కచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తారని ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య అన్నారు.

# కార్యాచరణ రూపొందించిన సిద్దవటం జేఏసీ

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** సిద్దవటం మండలాన్ని రాయచోటిలో కలుపుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్స్ పైన సిద్దవటం జేఏసీ సభ్యులు మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రమైన సిద్దవటంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశమై కార్యాచరణ రూపొందించారు. సోమవారంనాడు మండలంలోని ప్రజలు స్వచ్ఛందంగా కడప జిల్లా కలెక్టరు గారికి ఎవరి అభిప్రాయాలు వారు అర్జీ రూపంలో రాసి కలెక్టరు కి అందచేయాలని పిలుపునిచ్చారు. మండలాన్ని రాయచోటిలో కలిపితే ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తూ పేపరుపై రాసి ప్రతి ఒక్కరూ సోమవారం కలెక్టరు కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ లో అర్జీలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా సాయంత్రం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలల్లోని గ్రామాలలో వున్న ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొవ్వొత్తులను, దీపాలను వెలిగించి శాంతియుత నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు. త్వరలో భారీ ర్యాలీ మానవహారం, రిలే నిరాహారదీక్షలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జెఏసి నాయకులు స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# మిట్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అల్యూమినీ మీట్

- హాజరైన యూనివర్సిటీ బృందం,పూర్వపు విద్యార్థి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోనిమిట్స్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో అల్యూమినీ మీట్‌ను నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథి ఇండస్ట్రియలిస్ట్ కౌండిన్య పేకేటి,యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,టి.జి రవికుమార్ మరియు పూర్వ విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌండిన్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఈ సమావేశానికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు.కాలేజీ నుండి చదువుతోపాటు సామాజిక సేవను సైతం నేర్పింది మిట్స్ అని, అదేవిదంగా భగవద్గీత గురించి,అందులోని కొన్ని సూచనలు,పాటించడం వలన ఎలా ముందుకు సాగవచ్చునని విషయాల గురించి తెలిపారు.మేము చదువుకునే రోజులలో అధ్యాపకులు పట్ల గౌరవం,వినయం వంటివి నేర్చుకున్నమని,ఈ రోజు ఇక్కడ ఎంతోమంది పూర్వ విద్యార్థులు, రావడం చాలా ఆనందంగా ఉందని ఒకే లక్ష్యంతో అందరూ కలిసినప్పుడే అర్థవంతమైన పురోగతి సాధ్యమవుతుందన్నారు.యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ 1998 సంవత్సరంలో మదనపల్లి బెంగుళూరు రోడ్డులో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ఇంజ నీరింగ్ కళాశాల అని,మదనపల్లితో పాటు పరిసర ప్రాంతాల వారికి అనువుగా ఉండడంతో మిట్స్ ప్రస్థానం మొదలు,ఆనాటి నుండి అంచెలంచెలుగా ఎదిగి నేడు యూనివర్సిటీ స్థాయికి రావడం చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు.తమ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో ముఖ్యంగా అత్యుత్తమ మల్టీనేషనల్ కంపెనీలలో వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్నారని,అంతేకాకుండా ఎంతో అత్యుత్తమ స్థానాలలో ఉన్నారని,వారికి ఒక సమావేశాన్ని ఏర్పాటు కొరకై ఈ సమావేశాన్ని బెంగళూరులో నిర్వహించడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో 1998 సంవత్సరం నుండి 2025 వరకు చదివిన విద్యార్థులు వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.జి రవి కుమార్,అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగశ్వేతా,అల్యూమిని అసోసియేషన్ సెక్రటరీ భరత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహాయ,సహకారాలు అందించిన మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరికి వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఉప్పరపల్లె గ్రామ సచివాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం

ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో ఉప్పరపల్లె అభివృద్ధికి నూతన దశ ముక్కా రూపానంద రెడ్డి ,అరవ శ్రీధర్ చేతులమీదుగా నూతన సచివాలయంకు భూమి పూజ నిర్వహించారు.రైల్వే కోడూరు పురోగతికి మరో అడుగు పంచాయితీ కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఉప్పరపల్లె గ్రామ సేవల బలోపేతానికి ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ నేతృత్వంలో గ్రామ పంచాయతీ భూమిపూజ చేసారు. కోడూరు మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో సచివాలయం,పంచాయితీ కార్యాలయం నిర్మాణ పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమం శ్రద్ధతో, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మరింత వేగం చేరేందుకు ఈ కార్యాలయాల నిర్మాణం ఎంతోఉపయుక్తమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువై, పారదర్శకంగా అందేలా ఈ నూతన భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయ పడ్డారు. గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ తీసుకొస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసే క్రమంలో ఈ సదుపాయాలు మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు.అదే విధంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఉప్పరపల్లె గ్రామ అభివృద్ధి కోసం ఈ సచివాలయం,పంచాయితీ కార్యాలయం నిర్మాణం మరో కీలక అడుగు.ప్రజలు ప్రభుత్వ సేవలను త్వరగా పారదర్శకంగా పొందేలా అన్ని విభాగాల పనితీరును మరింత బలోపేతం చేస్తాము. కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లడం మా ప్రధాన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోడూరు నియోజకవర్గ నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మైలపల్లి పంచాయతీ ఎం ఎం రాచపల్లి బ్రిడ్జ్ పరిస్థితిని పరిశీలించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేల్ మండలంలోని మైలపల్లి పంచాయతీ -ఎం ఎం రాచపల్లి ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కోతకి గురి అయిన బ్రిడ్జ్ కొట్టుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు ఆదివారం ప్రాంతాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పరిశీలించారు. నష్టాన్ని సమీక్షించి అధికారులతో పరిస్థితిని వివరంగా చర్చించారు. స్థానికులకు రవాణా అంతరాయం లేకుండా వెంటనే తాత్కాలిక మార్గం ఏర్పాటు చేయాలని, శాశ్వత బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి త్వరితగతిన చర్యలు ప్రారంభించాలని సంబంధిత శాఖలకు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాము పర్యవేక్షణ కొనసాగిస్తామని వికాస్ రెడ్డి హామీ ఇచ్చారు కూటమి నాయుకులు పాల్గొన్నారు.



# రిలే నిరాహార దీక్షకు మద్దతుగా వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే ఆకేపాటి




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట కేంద్రంగా అన్నమయ్య జిల్లా చేయాలని కోరుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి రాజంపేట పట్టణంలోని ఆర్ అండ్ బీ బంగ్లా వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. మర్రి రవి దీక్షకు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు నియోజక వర్గాలు గా అన్నమయ్య జిల్లా ఉన్నప్పుడు రాయచోటి మధ్యలో ఉండేదని అందువల్ల అన్ని ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం రాయచోటినీ జిల్లా చేరారని తెలిపారు. అయితే ప్రస్తుతం మదనపల్లె జిల్లా అవుతుండటంతో రైల్వే కోడూరు, రాయచోటి రాజంపేట మధ్యలో ఉందని అందువల్ల ప్రజల సౌకర్యార్థం రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని తెలిపారు. ఇదిలా ఉంటే మర్రి రవికి సంఘీభావం తెలిపిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, వివిధ వర్గాల ప్రజలు ఉన్నారు.

# పొగ మంచుతో కమ్ముకపోయిన రోడ్లు..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 8గంటల వరకు మంచు కమ్ముకున్నది. ఉదయం 9 గంటల వరకుకనిపించని దారులు, బయటకు రాని జనం, పొగ మంచుతో సూర్యుడు లేనేతకిరణాలు. ముంబయి- చెన్నై జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు మంచు కారణంగా కొద్దిగా ఆలస్యంగా వెళ్లారు. రోడ్డుపై దట్టంగా పొగమంచు కమ్మేసింది. ఇల్లు,చెట్లు,రోడ్లు, ఎదురుగా వచ్చే మనుషులు, వాహనాలు కనిపించ లేనంతగా మంచు కురిసింది. జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు మంచు ప్రభావంతోవాహదారులునిదానంగాప్రయాణాలుసాగించారు.కొద్దిసేపటి తరువాతభానుడి లేలేత కిరణాలకు మంచు తెరలు క్రమంగా కనుమరుగయ్యాయి.

# కెనరా బ్యాంక్ నుండి చిన్మయారణ్యం ఆశ్రమానికి సౌర హీటర్ల అందజేత




**రాజంపేట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, ఎల్లాయపల్లి: కెనరా బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యక్రమం కింద ఎల్లాయపల్లిలోని చిన్మయారణ్యం ఆశ్రమానికి రూ. 2,00,000 విలువైన మూడు సొరవాటర్‌హీటర్లను అందించింది. ఈ సౌర హీటర్లు ఆశ్రమంలో నివసిస్తున్న 52 మంది అనాథ పిల్లలు వనప్రస్థులు కు ఉపయోగ పడనున్నాయి. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ముక్కా వారి పల్లి మేనేజర్ మదాసు ప్రసాదు, చిన్మయారణ్యం ఆశ్రమ ఖజానా అధికారి ఎం. కె. రాజశేఖర్ రెడ్డి, అలాగే ఆశ్రమ స్వామిని శ్రేయానంద మాతాజీ, అకౌంటెంట్ జయకృష్ణ పాల్గొన్నారు.సామాజిక సేవలో భాగంగా సమాజ అభివృద్ధికి తోడ్పడడం తమ బాధ్యత అని కెనరా బ్యాంక్ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. సౌర హీటర్ల ఏర్పాటు ద్వారా ఆశ్రమంలోని పిల్లలు మరియు వృద్ధులకు శుభ్రమైన, నిరంతర వేడి నీటి సౌకర్యం అందుబాటులోకి రానుంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

### అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100ను సంప్రదించగలరు – జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**రాయచోటి,మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 08న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయ చోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదా రులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమా చారాన్ని తెలుసుకు నేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటన లో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

### రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం మండలం జర్రా వారి పల్లి కస్పా నందు వైఎస్ఆర్సిపి నాయకుడు చలపతి కుమార్తె సాయి మాధవి రాజేష్ పెళ్లి రిసెప్షన్ కార్యక్రమం పాల్గొన్నారు. వైయస్సార్ పార్టీ కార్యకర్త దేపానిసుధాకర్‌ఆరోగ్యపరిస్థితిసరిలేనందునవారి స్వగృహం వెళ్లి ప్రమర్శించిన మన రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ గౌ"శ్రీ హరీష్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకుపార్టీఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర( మాజీ సర్పంచ్), నరసింహులు( స్టేట్ కురువ డైరెక్టర్), ఆనంద, ముని భాస్కర (సర్పంచ్), మేస్త్రి చిన్నోడు( గ్రామ అధ్యక్షుడు), చంద్రశేఖర (మాజీసర్పంచ్), వేణురెడ్డి, కృష్ణారెడ్డి, రవీంద్ర, రెడ్డప్ప రెడ్డి, సురేష్ రెడ్డి( విఠలం మాజీ సర్పంచ్), విశ్వనాథ్ రెడ్డి ( అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్), రాజగోపాల్‌రెడ్డి,మల్లికార్జున్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సిద్ధవటం,మేజర్ న్యూస్ :** కార్తీక మాసాలలో కఠిన మైన నిష‘లతో మండల అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప భక్తులు శబరిమల యాత్ర బయలుదేరారు మండలంలోని వడ్డీ వారి పల్లి గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వాముల మాల ధరించిన 15 మంది భక్తులు అయ్యప్ప కొండకు బయలుదేరు ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ కార్తీక మాసంలో మాల ధరించి మండల పూజా అనంతరం కేరళ రాష్ట్రంలోని అయ్యప్ప స్వామి గుడికెళ్తున్నామని గ్రామంలో ప్రతి ఒక్కరికి అయ్యప్ప అనుగ్రహం ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకటసుబ్బయ్య, కొండారెడ్డి, సుధాకర్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడపలోనే ఉంచాలి



- ఒంటిమిట్ట , సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కలిపే పక్షంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా మార్చాలి
- బుధవారం భారీ కార్యాచరణ ర్యాలీలు, దేవాలయ పూజలు, మానవహారం
- ఆదివారం హరిత హెూటల్లో సమీక్షా సమావేశం నిర్వహించిన టిడిపి నాయకులు
- కలెక్టర్‌కు ఐదు వాహనాల్లో వినతిపత్రం సమర్పణ

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల భవితవ్యంపై జరుగుతున్న చర్చలు, ప్రతిపాదనలకు గట్టి మలుపు తిప్పేందుకు తెలుగుదేశం పార్టీ రంగంలోకి దిగింది. బుధవారం రోజున ఒంటిమిట్ట కేంద్రంగా జేఏసీ ఆధ్వర్యంలో ఓ భారీ కార్యక్రమాల శ్రేణి నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా “సిద్ధవటం మండలాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలి – లేదంటే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా మార్చాలి” అంటూ ప్రభుత్వం ముందు స్పష్టమైన డిమాండ్లను పెట్టనున్నారు. బుధవారము ఉదయం ఒంటిమిట్టలో భారీ ర్యాలీ ఊరేగనుంది. ప్రధాన రహదారుల గుండా సాగనున్న ఈ ర్యాలీ అనంతరం రామాలయములో టెంకాయ కొట్టి, హారతి కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం తాసిల్దార్,మండలఅభివృద్ధి అధికారి (ఎంఆర్‌డీఓ) లకు వినతిపత్రం అందజేయనున్నారు. మానవహారం–వంటావార్పు–సామూహికభోజనం వినతి పత్రం అనంతరం ఒంటిమిట్ట ప్రధాన సర్కిల్‌లో మానవహారం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు, రైతులు, ఉపాధ్యాయులు, యువత భారీగా పాల్గొనను న్నారు. అదే స్థలంలో వంటావార్పు కార్యక్రమం ఏర్పాటు చేసి, రెండు గంటల పాటు సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇది ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలవనుంది. కలెక్టర్‌ను కలిసి కీలక వినతి ఈ కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం ఒంటిమిట్ట నుంచి ఐదు వాహనాల కాన్వాయ్‌గా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి, అధికారికంగా వినతిపత్రాన్ని సమర్పించనున్నారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలనుకడప జిల్లాలోనే కొనసాగిం చాలని,ప్రజలమనోభావాలనుగౌరవించాలని కోర నున్నారు. హరిత హెూటల్లో టిడిపి ముఖ్య సమా వేశం : ఇదే సందర్భంలో ఆది వారం సాయంత్రం ఒంటిమిట్ట హరితహెూటల్‌లోతెలుగుదేశంపార్టీకీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల భవిష్యత్తుపై సమగ్రంగా చర్చించి, బుధవారం జరగబోయే కార్యక్రమాలకు పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలవాలని తీర్మానించారు.



# పుల్లంపేటలో ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్‌బివిడి సభా ప్రాంగణంలో ఘనంగా” ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం” నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమం పుల్లంపేట అధ్యక్షుడు సుబ్బ నరసారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యక్రమము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ 66వ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందు సాగాలని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతో దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఇంద్రధనస్సు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతుల నాయకులు మండలనాయకులుపాల్గొనడం జరిగింది. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలని సంక్షేమ పథకాలు అవకాశం కల్పించాలని రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ కోరారు. ఈకార్యక్రమంలోకోడూరు అధ్యక్షుడు ధనుంజయ, పెనుగలూరు అధ్యక్షుడు తిరుపాలు, టిడిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు వాహిద్,సంఘ కోశాధికారి నరసింహులు, బాలాజీ,మురళీ, జ్యోతిశ్వరనాయుడు, ఖాదర్ బాషా, తిరుమలరెడ్డి, రెడ్డయ్య,కృష్ణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్లగడ్డ పోడులో ఘనంగా గంగమ్మ జాతర



### ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు హరిజనవాడలో ఆదివారం శ్రీ గంగమ్మ జాతరను పురస్కరించుకొని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామదేవత అయిన గంగమ్మకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, కోలాహలంగా ఆత్మీయ బంధాలతో కలిసి మెలిసి అమ్మవారికి చల్లబోసి భక్తులు ఆరాధించారు. గ్రామస్తులు, పెద్ద మనుషులు, యువ నాయకులు కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ సెక్రెటరీ దమ్ము రఘు తోపాటు దమ్ము సుబ్రహ్మణ్యం, దమ్ము సురేష్ రెండుసార్లు ప్రస్తావనదమ్ము నాగేంద్ర వెయ్యల సుబ్బయ్యమద్దు సుబ్బరాయుడుమందపాటి తేజ, మందపాటి చెందు, మందపాటి సుబ్రహ్మణ్యం ఉదయగిరి హరికృష్ణ, గోగడి హరి, ఆకాష్ గ్రామ పెద్దలు స్థానిక, నలుమూలల నుంచి భక్తులు భారీ స్థాయిలో పాల్గొని అమ్మ వారికి పూజలు చేసారు.

ఈ గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారి విశ్వ రూప దర్శనం, పూజలు, భజనలు, డప్పులతో,అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించారు. శ్రీ గంగమ్మ తల్లి ఆశీర్వాదంతో గ్రామం శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు కోరుకున్నారు.



# అందరి సహకారంతో మదనపల్లె జిల్లాని అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం – క్లాత్ మర్చంట్స్ అండ్ రెడీమేడ్ అసోసియేషనుచే ఘనసన్మానం




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జిల్లా ఏర్పాటు ప్రక్రియ మొదలు కావడంతో మూడు సంవత్సరాలకు మునుపు మదనపల్లి జిల్లా కోసం పాదయాత్ర ద్వారా రామసముద్రం నుండి నిమ్మనపల్లికి పాదయాత్ర చేపట్టి జిల్లా సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రస్తుత శాసనసభ్యులు షాజహాన్ బాషా క ృషిని అభినందిస్తూ మదనపల్లి పట్టణం క్లాత్ మర్చంట్స్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం జెసిఎం కమ్యూనిటీ హాల్ నందు ఎమ్మెల్యే షాజహాన్ బాషాను పూలమాలలు, శాలువాతోఘనంగాసత్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ వీధి ప్రాంతంలోని వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని విన్నవించుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వస్త్ర దుకాణాల అసోసియేషన్ వారి సమస్యలను పరిష్కరించి వారికి త్వరలో అసోసియేషన్ బిల్డింగ్ కోసం స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూచంద్రబాబు నాయుడు బెంగళూరు బస్టాండ్ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం మదనపల్లి జిల్లా చేసి నూట పది సంవత్సరాల మదనపల్లి ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారని ఆనందం వ్యక్తం చేశారు. వందేళ్లకు మునుపే మదనపల్లి జిల్లా కావాల్సి ఉండేదని అప్పటి పాలకుల నిర్లక్ష్యంతో మదనపల్లికి అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో మదనపల్లికి అభివృద్ధి శూన్యమని,మదనపల్లిను జిల్లాగా చేయకుండా తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మదనపల్లి జిల్లాగా ప్రకటించడంతో పెద్ద ఎత్తున అభివ ృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఇక్కడి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పెద్దలు చంద్రబాబు నాయుడు,యువనేత నారా లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో మదనపల్లి జిల్లాగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. సిటిఎం రోడ్డులో భారీ వృక్షాలను తొలగించి రోడ్డు 60 అడుగులు వెడల్పు చేయడం జరిగిందని త్వరలో రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు.ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారస్తులు సహకరిం చాలని కోరారు.అసోసియేషన్ బిల్డింగుకి స్థలం ఇచ్చేందుకు అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ తాళ్లగిరి,లుక్ అండ్ లైక్ ఖాదర్ కుట్టి, రాధాకృష్ణ సిల్క్ సారీస్ అధినేత ఉప్పు రామచంద్ర, హనుమాన్ సిల్క్ సారీస్ అధినేత ఆంజనేయులు, సోను,నిస్సార్ అహ్మద్,సర్పంచ్ మధు,ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి,తెలుగుదేశం నాయకులు ప్రశాంత్,ముసలికుంట నాగయ్య,జాఫరున్నీ షా, ఆర్.ఆర్.వీధి బాబా,ఇందిరానగర్ నౌషాద్,పెద్ద సంఖ్యలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.




# ఏసుప్రభు దీవెనలతో ప్రజలు ఆనందంగా జీవించాలి

### – వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆకాంక్ష

**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం,నిమ్మనపల్లె మండలం, కొండయ్యగారిపల్లె పంచాయతీ,వెంకోజిరావుపల్లి బిలీవర్స్ చర్చిలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఏసు ప్రభు దీవెనలు అన్నివర్గాల ప్రజలపై ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో తులతుగాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్అహమ్మద్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చర్చి నిర్వ హకులు,క్రిస్టియన్ మత పెద్దలు,స్థానిక వైసిపి నాయకులు నిస్సార్ అహమ్మదుకు స్వాగతం పలికారు. నిర్మాణంలో ఉన్న నూతన చర్చిని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. అనంతరం చర్చ ఫాదర్ ఆశీస్సులు అందుకున్నారు. అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు.



అనంతరంనిస్సార్అహమ్మద్మీడియాతో మాట్లాడుతూ యేసు ప్రభువు దీవెనలు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని,సర్వమత సామరస్యమే యేసు క్రీస్తు ఆకాంక్ష అని,ప్రజలకు మంచి జర గాలని, కులం ఏదైనా మతం ఏదైనా మనుష లంతా ఒక్కటే అనే భావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పుడే మనిషి జన్మకు సార్థకం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్ చంద్ర శేఖర్, రాజేష్,రిచీ,మయూర్ రెడ్డి,రెడ్డి శేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,శశిధర్ రెడ్డి,నాగిరెడ్డి, రెడ్డిశివ కృష్ణ,రవితేజ,నూర్ మొహిద్దీన్, రఫీ,దావూద్, ఆదిరెడ్డి,శంకర్ రెడ్డి,చిన్నరెడెప్ప రెడ్డి పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఎమ్ రాచపల్లి అలిగేరు వంకపై తాత్కాలిక వంతెనపనులు

### ముక్కారూపానంద రెడ్డి చొరవతో ఆ గ్రామానికి రాకపోకలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** ఇటు మధ్య తుఫాను ప్రభావంతో మండల పరిధిలోని మైల పల్లె పంచాయతీ ఎం రాచపల్లి, గ్రామానికి కొత్తపల్లి నుండి ఆ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అలిగేరు, ప్రవాహానికి పాడైపోయిన వంతెన ఆ గ్రామ ప్రజలకు దూరాన్ని పెంచింది. ఇబ్బందులు పెడుతున్న ఆ గ్రామ ప్రజలకు రహదారి పనులు విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి, యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి, చొరవ తీసుకుని తాత్కాలిక మరమ్మత్తులతో ఆదివారం, ఆ గ్రామానికి వెళ్లే దారిని వంకపై మరియు తాత్కాలిక పనులు చేపట్టి ఆ గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు. సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో అలిగేరు ఉదృతంగా సాగడంతో ఉన్న వంతెన పాడైపోయిన విషయం ప్రజలు ఇబ్బందులు పడిన విషయం వారి దృష్టికి తీసుకు పోయామని వర్షాలు ఆగిన వెంటనే పని మొదలుపెట్టి మా గ్రామానికి సులభతరంగా వెళ్లేందుకు మా ఇబ్బందులను గుర్తించారని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి సహకరించిన ఆర్ అండ్ బిఅధికారులకు ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని పట్టించుకునే వారు లేరా...?



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం పిచ్చి మొక్కలు పెరిగి అటవీ ప్రాంతాన్ని తలపిస్తూ అందులో పాములు సంచరిస్తున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన తహశీల్దార్కార్యాలయం గత నాలుగు సంవత్సరాలుగా పైపెచ్చులూడి తరచూ ప్రమాదాలు జరిగేవి. ఈ సమస్యతో గత ఏడాది తాసిల్దార్ కార్యాలయాన్ని తాత్కాలికంగా పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ కు మార్చారు. అయితే తాసిల్దార్ కార్యాలయం సుదూర ప్రాంతంలో ఉండడంతో అధికారులకు సౌకర్యవంతంగా ఉంది కానీ రైతులు, విద్యార్థులు, ప్రజలకు అందుబాటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి నియోజకవర్గ కేంద్రమైన తంబళ్లపల్లెలో తహసిల్దార్ కార్యాలయం నిర్మాణానికి చొరవ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గంగమ్మకు ప్రత్యేక పూజలు



**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :**మండలంలోనిఅనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ప్రత్యేక పూజలు నిర్వ హించారు ఆదివారంభజనకార్యక్రమాన్ని వెంకటేశ్వర కళాకారులచే ప్రత్యేక పూజలు తదితర బోనాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించారు దేవత కోరికలు తీసేతల్లిఅని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఈవో శ్రీని వాసులు దేవాలయ సిబ్బంది కారుల అధ్యక్షుడు తుమ్మల హరినాధ పూజారులు చెల్లు గంగన్న (భూలం గడ్డ) గంగ ఆంజనేయులు చిన్న గంగయ్య సురేంద్ర దేవస్థానం వృత్తి దారులు వి వెంకటరమణ వి నారాయణ కొమ్మనపల్లి శ్రీనివాసులు నారాయణ తుడుము నరసింహులు కొమ్ము గంగన్న భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కొత్తపల్లి బైక్ ప్రమాదితులను పరామర్శించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలు మండలం కొత్తపల్లి గ్రామ వాసులు సంకరి శ్రీనివాసులు కుమారుడు వెంకటరమణ, బబినేని నరసయ్య కుమారుడు రెడ్డియ్య ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిన వెంటనే రైల్వే కోడూరు టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి బాధితులను పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించిన వికాస్ రెడ్డి ఆకాంక్షించారు, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని కుటుంబ సభ్యులకుహామీఇచ్చారు, కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

